
@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం, 05 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04



# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..

## ఎవరెన్ని జిమ్మిక్కులు, ట్రిక్కులు చేసినా ఆగదు

## మోడీది పూటకో మాట.. రాష్ట్రానికో మాట

- రాష్ట్రంలో బీజేపీ లేచేది లేదు.. కాంగ్రెస్ గెలిచేది లేదు
- మాటలు చెప్పే సర్కార్ కావాలా..? చేతల సర్కార్? కావాలా?
- కొడంగల్ నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకొస్తాం
- వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**నేటి ఫోకస్ న్యూస్, కొడంగల్, అక్టోబర్4:** ఎవరెన్ని జిమ్మిక్కులు, ట్రిక్కులు చేసినా.. బీజేపీ లేచేది లేదు.. కాంగ్రెస్ గెలిచేది లేదు.. గెలిచేది.. హ్యాట్రిక్ సీఎం మన కేసీఆరే అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. అందులో ఎవరికి అనుమానం లేదు. ఇవాళ రాష్ట్రంలో ఎవర్నీ అడిగినా, ఏ సర్వే చూసినా గులాబీ జెండా, కేసీఆర్ గెలుస్తరని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. కోస్గిలో 50 పడకల ఆస్పత్రిని మంత్రి పట్నం మహేందర్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీగా గెలిచేది మనమే.. వచ్చేది మనమే మిగతా 2లో..





## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 4.8 శాతం డీఏతో కలిపి వేతనం చెల్లింపు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, అక్టోబర్4:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఉద్యోగులకు మిగతా 2లో..



## మంచిర్యాలలో పెద్దపులి

**నేటి ఫోకస్ న్యూస్, మంచిర్యాల, అక్టోబర్4:** జిల్లాలోని వేములపల్లి మండలం నిల్వాయిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతున్నది. పులి తిరుగుతుండటంతో మిగతా 2లో..

## అసెంబ్లీ పోరుకు కౌంట్‌డౌన్

### అధికారులతో సీఈసీ కీలక సమీక్ష

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, అక్టోబర్4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది. ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. మూడు రోజుల మిగతా 2లో..



## బీఆర్ఎస్–బీజేపీ అవిభక్త కవలలు

### వారిది ఫెవికాల్ బంధం

- బీఆర్ఎస్, బీజేపీ పొత్తు కుదుర్చుకున్నారు
- మోదీ వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్4:** బీఆర్ఎస్‌పై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ పొత్తును కుదుర్చుకున్నాయని ఆరోపించారు. వారి మధ్య ఉన్న రహస్య స్నేహబంధం మోదీ మాటల్లో తెలిసిందంటూ విమర్శించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు కుదిరించుకున్నాయని ఆరోపించారు. నిజామాబాద్‌లో మోదీ మాటల్లో తెలిసింది బీఆర్ఎస్ బీజేపీకి ఉన్న సంబంధం అని వారి వ్యాఖ్యలను గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చాలని కేసీఆర్ మిగతా 2లో..





## ములుగులో దారుణం

- చెట్లపొదలో శిశువును వదిలేసిన తల్లి

**నేటి ఫోకస్ న్యూస్, ములుగు, అక్టోబర్4:** ములుగు జిల్లాలో అమానవనీయ ఘటన చోటుచేసుకుంది. తల్లి పొత్తిళ్లలో వెచ్చగా నిద్రించాల్సిన చిట్టితల్లిని కర్కశంగా వదిలేశారా పసిపాప తల్లిదండ్రులు. ఈ విషాదకర సంఘటన మిగతా 2లో..




## ఎన్నికల హడావిడి

### ఏ క్షణంలోనైనా ఎన్నికల ప్రకటన

### వరుస పర్యటనలతో జోరు పెంచిన మోడీ ప్రచారంలో అన్ని పార్టీల దూకుడు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్4:** రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. జమిలి వెనక్కి పోవడంతో ఇక యధావిధిగా ఎన్నికలు ఖాయమని ప్రధాని పర్యటన, ఎన్నికల బృందం పర్యటనలు, అధికారుల హడావిడి స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఎన్నికలపై కొంత అస్పష్టత ఉన్నా.. అనుమా నలు తొలగినట్లేనని భావించాలి.అసెంబ్లీ ఎలక్షన్ షెడ్యూల్‌కు టైం దగ్గర పడిందనే సంకేతాలు వస్తున్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీలోగా ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యే చాన్స్ ఉందని అంటున్నారు. ప్రభుత్వ అధికారులు కూడా అదే డెడ్‌లైన్ పెట్టుకుని పెండింగ్ పనులు పూర్తి చేసుకుం టున్నారు. దీంతో డెడ్‌లైన్లు పెట్టుకుని మరీ ప్రభుత్వ కార్యక్రమాలను చేపడుతున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల నేపథ్యంలో మంత్రులు, అధికార పార్టీ మిగతా 2లో..

## సామాన్యులకు దసరా కానుక

- గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ రూ.200 నుండి రూ.300కి సబ్సిడీ పెంపు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ–అక్టోబర్4:** ఉజ్వల పథకం కింద కోట్లాది మంది లబ్ధిదారులకు మోదీ ప్రభుత్వం పెద్ద కానుకగా అందించింది. ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీని రూ.200కి బదులుగా రూ.300కి పెంచింది. అంటే ఉజ్వల పథకం కింద వచ్చే ప్రజలకు ఇప్పుడు రూ.600 విలువైన మిగతా 2లో..



## పొత్తు అవసరం లేదు

- బీజేపీ తీరుపైనా మండిపడ్డ మంత్రి కేటీఆర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్4:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదని.. ఆ అవసరం కూడా లేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. మిగతా 2లో..



నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

# బీఆర్ఎస్–బీజేపీ అవిభక్త కవలలు

(మొదటి పేజీ తరువాయి..)

మోదీని కోరారంటూ ఆరోపించారు. కర్ణాటక కాంగ్రెస్‌కు కేసీఆర్ డబ్బు పంపించారని మోదీ ఆరోపించారని.. మరీ ఆ సమాచారం ఉంటే కేసీఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌పై ఈడీ, ఐటీ కేసులు ఎందుకు నమోదు కాలేదంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సర్వేలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి కేసీఆర్‌ను గెలిపించేందుకు మోదీ తెలంగాణ పర్యటన చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ తన అక్రమ సంపాదనలో కొంత మోదీకి చెల్లిస్తున్నారనన్నా ఆయన.. బీఆర్ఎస్ అవినీతిలో బీజేపీని భాగస్వామిని చేశారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ రహస్య స్నేహాన్ని మోదీ నిజామాబాద్‌లో బయటపెట్టారని తెలిపారు. మోదీ మాటల తర్వాత కూడా ఎంఐఎం బీఆర్ఎస్‌తో దోస్తానా చేస్తుందా.. దానికి వారు సమాధానం చెప్పాలంటూ ధ్వజమెత్తారు. సెక్యులర్ వాదులమని చెప్పే అసదుద్దీన్ ఇప్పుడు ఏం చెబుతారని ప్రశ్నించారు. నీళ్లు అంటే కవిత కన్నీళ్లు గుర్తొస్తాయి.. నిధులు అంటే కాళేశ్వరం అవినీతి గుర్తుకు వస్తుందని.. నియామకాలు అంటే కేటీఆర్‌కు సీఎం సీటు గుర్తొస్తుందంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ధరణి దోపిడీ, ఔటర్, హైదరాబాద్ భూముల అమ్మకంపై ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు-9, బీజేపీకి-7, ఎంఐఎం-1 చొప్పున ఎంపీ సీట్ల ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు కూడా కాంగ్రెస్‌ను ఉమ్మడి శత్రువుగా భావిస్తున్నాయన్న రేవంత్ రెడ్డి.. మంగళవారం నిజామాబాద్ సభలో మోదీ చెప్పింది నిజమో కాదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు.

## లిక్కర్ స్కామ్‌లో కవితను ఎందుకు అరెస్ట్ చేయలేదు

- బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనడానికి ఇదే సాక్ష్యం
- లిక్కర్ స్కామ్ కేసు తీరుపై మండిపడ్డ నారాయణ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్4:**

లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లకపోవడానికి బీజేపీ, బీఆర్ ఎస్‌కి మధ్య ఉన్న సంబంధమే కారణమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటి కాబట్టే కల్వకుంట్ల కవిత అరెస్టు అవ్వలేదని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం పై నారాయణ విమర్శలు చేశారు. ఈ లిక్కర్ స్కాంలో ఢిల్లీ డిప్యూటీ సీఎంగా ఉన్న మనీష్ సిసోడియాను మాత్రమే ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. ఈ కేసులో బీఆర్ఎస్, వైఎస్ఆర్ సీపీ నేతలు కూడా ఉన్నారని.. వారిని బయటే ఎందుకు ఉంచారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలది అండర్ స్టాండిం గ్‌తో కూడిన ముద్దులాట, గుద్దులాట మాత్రమే అని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై నారాయణ స్పందిస్తూ.. ఆ మాటలు ఆయన దిగజారుడుతనానికి పరాకాష్ఠ అని అన్నారు. సీఎం కేసీఆర్ ఆఫ్ ది రికార్డ్ మాటలను ప్రధాని మోదీ బయట పెట్టడం అనైతిక పని అని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటి కాదని చెప్పేందుకే మోదీ తాపత్రయం పడుతున్నారని.. ప్రధాని స్థాయి వ్యక్తి దేశానికి అవమానకరంగా మాట్లాడారని అభిప్రాయపడ్డారు. సీఎం కేసీఆర్ అవినీతిపై మోదీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. జాతీయ స్థాయి తరహాలోనే తెలంగాణలోనూ కాంగ్రెస్, వామపక్షాలు కలిసి కూటమిగా ఏర్పడితే బాగుంటుందని అన్నారు. కేసీఆర్ ఎన్డీఏలో కలుస్తారన్న విషయాన్ని మోదీ ఇప్పుడు ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. ప్రధాని ఇంత దిగజారి మాట్లాడతారని అనుకోలేదని అన్నారు. మోదీ వ్యాఖ్యలపై సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో నిజమైన కూటమి అంటే బీజేపీ – బీఆర్ఎస్ – ఏఐఎంఐఎం అని అన్నారు. మళ్లీ మోదీ అధికారంలోకి వస్తే దేశం ఉత్తర భారతం, దక్షిణ భారతం అని విడిపోయే ప్రమాదం ఉందని మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తు నిశ్చితార్థం వరకే వచ్చిందని.. ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని అన్నారు.

## మీరు సంపాదించింది మొత్తం ఖర్చు పెట్టిస్తా

### – ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కీలక వ్యాఖ్యలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్4:** చంద్రబాబుని అరెస్ట్ చేస్తే ఇక్కడ ర్యాలీ చేయొద్దు అని అంటున్నారని మండిపడ్డారు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు. మీరు మాత్రం కార్లతో ర్యాలీగా పక్క రాష్ట్రాలకి వెళ్లొచ్చా అని ఆయన ప్రశ్నించారు. మీ పార్టీకో న్యాయం.. మాకో న్యాయమా.. అని ఆయన అన్నారు. మీ పార్టీలో ఉంటే కేసులు ఉండవు పార్టీ మారితే తెల్లారే కేసులు పెడుతారని, ఇన్ని రోజులు మీరు సంపాదించింది మొత్తం ఖర్చు పెట్టిస్తానన్నారు మైనంపల్లి. మైనంపల్లి అనేటోడు భయపడి పారిపోయేటోడు కాదని, కొందరు నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. డబ్బుల సంచులతో హైదరాబాద్ నుంచి వస్తున్నానని చెబుతున్నారని, మాతో ఎవ్వరు తిరిగిన దళిత బంధు, రైతు బంధు ఇవ్వమని భయపెడుతున్నారన్నారు. తెలంగాణలో కొన్ని నియోజకవర్గాలు అమెరికాలాగా ఉన్నాయి..మిగతా నియోజకవర్గాలు ఎందుకు లేవని, మెదక్, దుబ్బాక, నర్సాపూర్ నియోజకవర్గాలు ఎందుకు అభివృద్ధి చెందట్లేదన్నారు.

# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..

(మొదటి పేజీ తరువాయి..)

అని మంత్రి స్పష్టం చేశారు. ఒకప్పుడు కొడంగల్ ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తెచ్చే పనిలో కేసీఆర్ ఉన్నారు. ఆ పని జరగాలంటే కేసీఆర్‌ను దీవించాలి. డబ్బులు పంచి గెలవాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి టీడీపీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు యత్నించి, ఓటుకు నోటు కేసులో జైలుకు పోయి వచ్చిండు. రేవంత్ రెడ్డి మీద చర్య తీసుకోవాలని, విచారణ జరపాలని సుప్రీంకోర్టు నిన్న తీర్పు ఇచ్చింది. న్యాయం గెలుస్తది.. ధర్మం నిలబడతది. రేవంత్ తప్పు చేశాడు.. కోర్టులో విచారించాల్సిందేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆయనపై విచారణ అయ్యేది ఖాయం.. జైలుకు పోయేది కూడా ఖాయం. కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి ఆగం కావొద్దు అని హరీశ్‌రావు కోరారు. 24 గంటల కరెంట్ దండగ అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మంత్రి గుర్తు చేశారు. మూడు గంటల కరెంట్ ఇస్తే చాలని అంటున్నాడు. వ్యవసాయం చేస్తే అర్థమైతది కరెంట్ కష్టాలు. పాలమూరు నీళ్లు రావాలంటే పట్నం నరేందర్ రెడ్డి మళ్లీ గెలవాలి. మల్కాజ్‌గిరిలో రేవంత్ ఏం పని చేయాలే. అక్కడ ఓడిపోయే అవకాశం ఉంది కాబట్టి.. మళ్లీ రేవంత్ రెడ్డి కొడంగల్ వచ్చేందుకు యత్నిస్తున్నాడు. కాబట్టి మనం మోసపోతే గోసపడుతాం అని హరీశ్‌రావు హెచ్చరించారు. నారాయణ పేటలో మెడికల్ కాలేజీ ప్రారంభించబోతున్నాం అని మంత్రి తెలిపారు. ఈ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకు పోతుంది. పొరుగున ఉన్న కర్ణాటకలో రైతులకు ఆరేడు గంటల కరెంట్ కూడా వస్తలేదు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మనం 24 గంటల కరెంట్ ఇస్తున్నాం. సాగుకు సరిపడా నీళ్లు ఇస్తున్నాం. కాబట్టి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దీవిస్తే కృష్ణా జలాలు తీసుకొచ్చి మీ పాదాలను కడుగుతాం. బీఆర్ఎస్ మేనిఫెస్టో త్వరలోనే వస్తుంది. మహిళలు శుభవార్త వింటారు అని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి చక్కగా పని చేస్తడలేదని ఆయనను ఓడగొట్టి.. పట్నం నరేందర్ రెడ్డిని గెలిపించుకున్నారు అని మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆనాడు కొడంగల్ నియోజకవర్గంలో ఆస్పత్రి లేకుండే. ఇవాళ కోస్గిలో 50 పడకల ఆస్పత్రిని ప్రారంభించుకున్నాం. కొడంగల్‌లో గతేడాది 50 పడకల ఆస్పత్రిని ప్రారంభించుకున్నాం. మద్దూరులో 30 పడకల ఆస్పత్రిని ప్రారంభించాం. నేను పెద్ద నాయకుడిని అని రేవంత్ రెడ్డి అంటడు. రేవంత్ రెడ్డిని అన్ని సార్లు గెలిపిస్తే కనీసం కొడంగల్, కోస్గికి సర్కార్ దవాఖానాను తేలకపోయాడు. మీరు నరేందర్ రెడ్డిని గెలిపించారు కనుక మూడు ఆస్పత్రులను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. ఇక వైద్యం కోసం నారాయణపేట, మహబూబ్‌నగర్, తాండూరు పోవాల్సిన అవసరం లేదు. అన్ని సౌకర్యాలతో వైద్య సదుపాయాలు కల్పించాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానాకు అనేటోళ్లు. ఇప్పుడు కేసీఆర్ నాయకత్వంలో పోదాం పదా బిడ్డ సర్కార్ దవాఖానాకు అనే అంత గొప్పగా ఆస్పత్రులను అభివృద్ధి చేశాం. పైసా ఖర్చు లేకుండా కాన్పు చేసి కేసీఆర్ కిట్ అందిస్తున్నాం. కాంగ్రెస్ గవర్నమెంట్ ఈ పని చేసిందా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కోస్గి, కొడంగల్‌లో ఒకప్పుడు మంచి నీటి కష్టాలుండేవి.. మూడొద్దులకు ఒకసారి నీళ్లు వచ్చేవని హరీశ్‌రావు గుర్తు చేశారు. ట్యాంకర్ల వెంట నీళ్ల కోసం పరుగెత్తేవారు. గతంలో బోరింగ్‌లు కొట్టి, నీల్లు మోసి ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు ఇంటింటికీ నల్లా పెట్టి నీళ్లు అందిస్తున్నాం. కొడంగల్ ఆడబిడ్డల కష్టాలు తీర్చారు సీఎం కేసీఆర్. రేవంత్ రెడ్డి గెలిచి ఉంటే మరో 10 ఏండ్లు అయినా మంచినీళ్లు రాకపోయేవి. సీఎం కేసీఆర్ ఇటీవలే పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. కృష్ణమ్మ నీళ్లు నార్లాపూర్ రిజర్వాయర్‌లో పడ్డాయి. ఏడాదిలోపే మీ పొలాల్లోకి కృష్ణా జలాలు వస్తాయి. ఆ నీళ్లతో మీ కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటాం. మాటలు మాట్లాడేది రేవంత్ రెడ్డి అయితే.. చేతల్లో చూపించేది మా పట్నం నరేందర్ రెడ్డి. కొడంగల్ అభివృద్ధి ముందుకు సాగాలంటే పట్నం నరేందర్ రెడ్డిని దీవించాలి. కొడంగల్ నియోజకవర్గంలో లక్షా 50 వేల ఎకరాలకు నీళ్లు అందించబోతున్నాం. కొడంగల్ రూపురేఖలు మారబోతున్నాయి. వలసలు ఆగిపోతాయి. మన ఊర్లో పంటలు పండించుకునే పరిస్థితి ఏర్పడుతది అని హరీశ్‌రావు తెలిపారు. మాటలు చెప్పే సర్కార్? కావాలో.. చేతల సర్కార్? కావాలో ప్రజలే తేల్చుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్?రావు అన్నారు. నారాయణపేట జిల్లాలోని కోస్గిలో రూ.6 కోట్లతో నిర్మించిన 50 పడకల ఆస్పత్రి నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం బీఆర్?ఎస్? బహిరంగసభలో పాల్గొని.. కాంగ్రెస్, బీజేపీల?పై విమర్శలు చేశారు. నారాయణపేట జిల్లాలోని కోస్గిలో రూ.6 కోట్లతో నిర్మించిన 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవనాన్ని ప్రారంభించిన .. అనంతరం ప్రభుత్వ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్?పై తీవ్రస్థాయిలో విమర్శించారు. "కొడంగల్? నియోజకవర్గానికి త్వరలోనే కృష్ణా జలాలు వస్తాయి. కొడంగల్?కు ప్రస్తుతం కృష్ణా నుంచి తాగునీరు వస్తోంది. త్వరలోనే సాగునీరు కూడా వస్తుంది. కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపిస్తారు. ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లటం ఖాయం. 3 వేల తండాలను సీఎం కేసీఆర్ గ్రామపంచాయతీలుగా మార్చారు. ఇంటింటికి నల్లా ద్వారా మంచినీరు మహిళల కష్టాలు తీర్చారు కేసీఆర్. ఈసారి ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు సంబంధించిన పథకాలు ప్రవేశపెట్టనున్నారని" మంత్రి హరీశ్?రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్? పాలనలో 'నేను రాను బిడ్డో.. సర్కార్? దవాఖానాకు' అని పాడుకునేవారని మంత్రి హరీశ్?రావు గుర్తు చేశారు. కానీ కేసీఆర్ హయాంలో సర్కార్ దవాఖానాలే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా మారాయని తెలిపారు. బిడ్డ కడుపున పడినప్పటి నుంచే ప్రభుత్వ సాయం అందుతోందని చెప్పారు. అదే విధంగా గర్భిణీలకు రూ.12 వేలు ఇస్తున్నామని.. కాన్పు తర్వాత కేసీఆర్? కిట్?ను ఇస్తున్నామని వివరించారు. ఇంకా 12 లక్షల మంది ఆడపిల్ల వివాహాలకు రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం చేశామన్నారు. అదే పొరుగున ఉన్న కర్ణాటకలో ఎలాంటి పథకాలు ఉన్నాయో తెసుకోవాలని సూచించారు. ఆ రాష్ట్రంలో వృద్ధాప్య పింఛనుగా నెలకు కేవలం రూ.600 మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఆడపిల్లలు చదువుకోవాలి.. పైకి రావాలని చెప్పి.. పెద్ద ఎత్తున పిల్లల కోసం డిగ్రీ కాలేజీలు, పీజీ కళాశాలలు ఎన్నో కార్యక్రమాలు తెచ్చారు. మహిళా యూనివర్సిటీని కూడా రాష్ట్రంలో సీఎం ప్రారంభించారు. మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేశారు. ఏ పని చేసిన మహిళలకే లబ్ధి అందాలని చెప్పారు. మహిళలను ఇంకా ఎలా ఆర్థికంగా బలోపేతం చేయాలి. మహిళల కోసం మేనిఫెస్టోలో మహిళల కోసం శుభవార్తను కచ్చితంగా వింటారని అన్నారు. అధికారంలో ఉన్న కర్ణాటకలో రైతుబంధు, రూ.4 వేల పింఛను ఎందుకు ఇవ్వట్లేదని కాంగ్రెస్? నాయకత్వాన్ని మంత్రి హరీశ్?రావు ప్రశ్నించారు. మూడు గంటల కరెంటు కావాలనుకునేవాళ్లు కాంగ్రెస్?కు ఓటు వేయాలని.. 24 గంటలు కరెంటు కావాలంటే బీఆర్?ఎస్?కు ఓటు వేయాలని హితవుపలికారు. రాష్ట్రంలో ఏ సర్వే చూసిన గులాబి జెండా మళ్లీ ఎగురుతుందనీ.. కేసీఆర్? ముచ్చటగా మూడోసారి సీఎం అవుతారని చెబుతున్నాయని హరీశ్ రావు పేర్కొన్నారు. అలాగే కొడంగల్? నియోజకవర్గంలో పట్నం నరేందర్?ను గెలిపించుకుని.. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలను కోరారు. అంతకు ముందు హరీశ్?రావు పర్యటన సందర్భంగా బస్?డిపో నుంచి శివాజీ చౌరస్తా వరకు బీఆర్?ఎస్? శ్రేణులు భారీ ర్యాలీ చేపట్టారు.

## అసెంబ్లీ పోరుకు కౌంట్‌డౌన్

(మొదటి పేజీ తరువాయి..)

పర్యటనలో భాగంగా నిన్న తొలిరోజు పార్టీల ప్రతినిధులతో భేటీ అయిన కేంద్ర ఎన్నికల సంఘం.. పలు అంశాలపై మాట్లాడింది. 33 జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సీపీలతో సమావేశమయింది. ఈ సమావేశం ఉ.9:30 నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరగనుంది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని, అలాగే రాజకీయ పార్టీల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని.. నోటిఫికేషన్ ఉంటుందని ఈసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ప్రజల్లో ఎన్నికలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను కూడా చేపట్టింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని కేబుల్ బ్రిడ్జ్‌పై ప్రత్యేక వాకథాన్, సైక్లింగ్ కార్యక్రమాలను సీఈసీ ప్రారంభించారు. తెలంగాణ ఎన్నికలపై ఫోకస్ పెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం.. మూడు రోజుల పాటు రాష్ట్రంలోనే ఉండి కీలక సమీక్షలు నిర్వహిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఈ బృందం ఇప్పటికే.. రాజకీయ పార్టీలతో భేటీ అయింది. పది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి ముగ్గురు ప్రతినిధుల చొప్పున ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఒక్కో పార్టీతో విడివిడిగానూ చర్చించారు ఈసీ ప్రతినిధులు. ఈ సమావేశంలో ఆయా పార్టీలు తమ అభ్యంతారాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాయి

## పొత్తు అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా బీఆర్ఎస్‌పై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు గతంలో ప్రతిపక్షాలు అన్నీ కలిసి పనిచేశాయని ఆయన గుర్తు చేశారు. బీజేపీ అంటే బిగ్గెస్ట్ ఝూటా పార్టీ అని.. 2018లో ఆ పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వచ్చి బీఆర్ఎస్‌కు మద్దతిస్తామని తెలిపారని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీ బాస్‌ల అనుమతి లే కుండానే లక్ష్మణ్ ఈ వ్యాఖ్యలు చేశారా? అని ప్రశ్నించారు. అప్పుడే బీజేపీ చేసిన ఆఫర్‌ను బీఆర్ఎస్ తిరస్కరించిందని స్పష్టం చేశారు.అప్పట్లో కె.లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వార్తాకథనాలను కూడా ట్విట్టర్ ద్వారా పోస్టు చేశారు. సెలెక్టివ్ అమ్నేషియాతో బాధపడుతూ.. ఇష్టం వచ్చినట్లు స్టోరీలు అల్లే పొలిటికల్ టూరిస్టులు ఈ విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. 105 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాని పార్టీతో పొత్తు పెట్టుకునే అవసరం మాకు లేదన్నారు. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మెజారిటీ ఉండగా.. బీజేపీ మద్దతు తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. మేం ఫైటర్స్.. చీటర్స్ కాదు అని స్పష్టం చేశారు.

## సామాన్యులకు దసరా కానుక



(మొదటి పేజీ తరువాయి..)

గ్యాస్ సిలిండర్ లభిస్తుంది. దాదాపు 37 రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండోసారి గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించింది. దీని ప్రయోజనం 10 కోట్ల మంది లబ్ధిదారులకు అందనుంది. గత ఆగస్టు 29న ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. దీని ప్రయోజనం దేశంలోని వినియోగదారులందరికీ అందించబడింది.ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.200 నుండి రూ.300కి పెంచిందని తెలిపారు. అంతకుముందు ఆగస్టు 29న కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 పెంచింది. దీని కింద దేశంలోని గ్యాస్ సిలిండర్ వినియోగదారులందరికీ ఉపశమనం లభించింది. ఇప్పుడు ప్రభుత్వం సబ్సిడీని రూ.200 నుంచి రూ.300కి పెంచింది. ఆ తర్వాత రూ.700కి లభించే గ్యాస్ సిలిండర్ రూ.600కి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ మధ్య కృష్ణా జలాల వివాదాన్ని పరిష్కరించడానికి కొత్త సూచనలు చేయాలని కృష్ణా ట్రిబ్యునల్‌ను కేంద్రం కేబినెట్ కోరింది. దీంతో కృష్ణా జలాల వివాదానికి ఫుల్‌స్టాప్ పడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి..)

4.8 శాతంతో డీఏను మంజూరు చేసింది. అక్టోబర్ వేతనంతో కలిసి డీఏ చెల్లించనున్నది. అలాగే, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న తొమ్మిది డీఏలను సైతం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి.. గవర్నర్ ఆమోదం కోసం పంపిన ప్రభుత్వం.. తాజాగా డీఏ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## మంచిర్యాలలో పెద్దపులి

(మొదటి పేజీ తరువాయి..)

సమీప గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, బుధవారం పులి ఆవు, దూడ మీద దాడి చేసి చంపేసింది. గుర్తించిన గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పులి పాద ముద్రలను పరిశీలించారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా బయటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. వీలైనంత తొందరగా పులిని పట్టుకుంటామని వారు తెలిపారు.

## ఎన్నికల హడావిడి

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లోనే మకాం వేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, శంకుస్థాపనల్లో పాల్గొంటున్నారు. అక్టోబర్ మొదటి వారం ముగిసేలోపే ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పనులను సర్దేయాలని పెద్దల నుంచి మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలుస్తున్నది. మరోవైపు కేంద్రం కూడా తెలంగాణపై బిజెపి జోరు పెంచింది. మహబూబ్‌నగర్,నిజామాబాద్‌లు వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ పలు అభివృద్ధి కార్యక్రమా లను ప్రారంభించారు. ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్టాల్లో్ర ఈసీ బృందం ఇప్పటికే పర్యటించింది. చివరగా రాష్ట్రానికి వస్తున్నది. రాష్ట్రంలో మూడు రోజుల పాటు అంటే ఐదో తేదీ దాకా ఈసీ బృందం పర్యటించనుంది. సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకో నున్నారు. ఐదో తేదీ సాయంత్రమే ఈసీ బృందం ఢిల్లీకి తిరిగి వెళ్లనుంది. 6వ తేదీన శుక్రవారం ఫుల్ కమిషన్ ప్రత్యేకంగా సమావేశమై 5 రాష్ట్రాలకు షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఒకవేళ ఆ రోజు కుదరకపోతే 10వ తేదీలోగా ఎప్పుడైనా ప్రకటిస్తారని అంటున్నారు. ఎన్నికలకు రెడీగా ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కూడా ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ లెక్కన నవంబర్ చివరలో తెలంగాణ అసెంబ్లీకి పోలింగ్ జరిగే చాన్స్ ఉన్నదని తెలుస్తున్నది. లేదా డిసెంబర్ తొలివారంలో జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో బిఆర్ఎస్‌లో హడావిడి పెరిగింది. అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు తమ నియోజకవర్గాన్ని మొత్తం చుట్టేస్తున్నారు. రోజుకు ఒకటి, రెండు మండలాలు, ఐదారు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు, గృహలక్ష్మి లేఖలు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన అనేక కార్యక్రమాలను త్వరగా పూర్తి చేస్తున్నారు. మంత్రులు కూడా ఎవరూ హైదరాబాద్‌కు రావడం లేదు. తప్పనిసరి అయితేనే వచ్చి.. మళ్లీ నియోజక వర్గానికి వెళ్లిపోతున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు మాత్రం రాష్ట్రం మొత్తం పర్యటించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని, దీంతో వాళ్లు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారని నేతలు చెబుతున్నారు. ఇదే క్రమంలో బండి సంజయ్ మార్పుతో వచ్చిన నష్టాన్ని పూడ్చుకుని బిఆర్ఎస్‌తో ఎలాంటి లోపాయకారి ఒప్పందం లేదన్న రీతిలో బిజెపి ప్రకటనలు గుప్పిస్తోంది. ప్రధాని మోడీ పర్యటనలో చేసిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం. బిఆర్ఎస్ ఎన్డీఎలో చేరుతానన్నా దూరం పెట్టామని ప్రధాని స్వయంగా పప్రకటించారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యాచరణకు బీజేపీ శ్రీకారం చుట్టింది. ప్రధాని రెండు సభలతో పార్టీ కేడర్‌లో జోష్ పెరిగింది. ప్రధాన మంత్రి పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీ ని ప్రకటించడం బాగా కలిసి వస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. పీఎం ప్రకటన నిజామాబాద్, ములుగు జిల్లాల్లో జోష్ నింపింది. ఇదే అదనుగా ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. నిజామాబాద్ లో పసుపు రైతులతో కలిసి ఎంపీ అర్వింద్ భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. మోదీ నిజామాబాద్ ఇందూరు ప్రజాగర్జన సభలో కాంగ్రెస్,బిఆర్ఎస్‌లపై విమర్శలు గుప్పించారు. త్వరలోనే నిర్మల్, కరీంనగర్ లలో ప్రధానమంత్రి సభలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర నాయకత్వం చెబుతోంది.బీజేపీ,బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ప్రధాని తిప్పికొట్టారు.. మరింత మంది జాతీయ నాయకులు తెలంగాణలో పర్యటించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం కార్యాచరణను సిద్ధం చేస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెల 6న హైదరాబాద్‌కు రానున్నారు. ఎన్నికలకు సన్నద్ధం చేయడంతోపాటు గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడమే లక్ష్యంగా ఆయన పర్యటన సాగనుంది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నిర్మల్, కరీంనగర్ లలో జరిగే సభల్లో పాల్గొంటారు. 10 వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు తెలంగాణకు చుట్టుపక్కల ఉన్న కర్నాటక, మహారాష్ట్ర, ఏపీకి చెందిన పార్టీ జాతీయ నాయకులను, ఎంపీలు, ఎమ్మెల్యేలను రాష్ట్రానికి తీసుకొచ్చిన ప్రచారం చేయించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు.. వాటిలో కేంద్ర వాటాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉపయుక్తంగా ఉంటాయని భావిస్తోంది. ప్రధానంగా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టే చర్యలపై దృష్టి సారిందించింది. సీఎం కేసీఆర్ పై.. సర్కారు అవినీతిపై ప్రధాని మోడీ పదునైన వివర్శనాస్త్రాలు సంధించారు. కుటుంబ పాలనను అంతమొందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ములుగులో దారుణం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలోని వెంకటాపురం నూగూరు మండలం పాత్రపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును(ఔవలి ఎనీతీని ఃజీఎఎ ఉతితీశ్రీ) గుర్తుతెలియని వ్యక్తులు చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లిపోయారు. అటుగా వెళ్తున్న స్థానికులు పొదల్లో ఆడ శిశువు ఏడుపు విని అధికారులకు సమాచారం అందించారు. అక్కడి చేరుకున్న అధికారులు చిన్నారిని రక్షించి దవాఖానకు తరలించారు. శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఆడపిల్ల పుట్టడంతో తల్లిదండ్రులే శిశువును వదిలించుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

# అవినీతికి కేరాఫ్ మోడీ

## అదానీ అవినీతి ఆరోపణలపై విచారణకు దమ్ముందా

## ఆధారాల్లేని ఆరోపణలు చేస్తే ఊరుకోం : మంత్రి వేముల

**నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-అక్టోబర్4:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజామాబాద్ సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడాడని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. అవినీతికి కేరాఫ్ అయిన మోదీ సీఎం కేసీఆర్‌పై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. నీకు (ప్రధాని) దమ్ముంటే చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించు. లేకపోతే తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో మంత్రి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. మోదీపై నిప్పులు చెరిగారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రిపై ప్రధాని స్థాయి వ్యక్తి ఆరోపణలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శమన్నారు. అసలు మోదీయే అత్యంత అవినీతిపరుడని అంతర్జాతీయ మీడియా సంస్థలు కోడై కూస్తున్నయాన్నారు. దేశంలో ప్రభుత్వ సంస్థలన్నీ తన మిత్రుడు ఆదానీకి అప్పనంగా కట్టబెడుతున్నాడని, ఆస్ట్రేలియా బొగ్గు గనులు, శ్రీలంక పవర్ ప్రాజెక్టులు మోదీ ప్రమేయంతోనే వచ్చాయని ఆ దేశాలకు చెందిన అత్యున్నత వ్యక్తులే బహిరంగంగా చెప్పారని, అక్కడి దేశ ప్రజలకు పెద్ద



ఎత్తున బయటకు వచ్చి నిరసనలు తెలిపారని గుర్తు చేశారు. మోదీ సచ్చీలుడైతే అవి అబద్ధాలని నిరూపించాలని డిమాండ్ చేశారు. మరోసారి అధికారం ఇవ్వండి.. అవినీతిని అంతం చేస్తానని ప్రధాని చెప్పిండు. ఈ పదేండ్లు ఏం జేసినవ్ గడ్డి పీకినవా..నువ్ అవినీతిని అంతం చేసే మొనగాడివి అయితే, నీకు దమ్ము, ధైర్యం ఉంటే మొదలు అదానీ అక్రమాలపై విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. రూ.12 లక్షల కోట్ల ప్రజల సొమ్మును తన కార్పొరేట్ మిత్రుల కోసం రుణమాఫీ చేశాడని దుయ్యబట్టారు. అలా అక్రమంగా వచ్చిన సొమ్ముతో ఎనిమిది రాష్ట్రాలలో స్థానిక ప్రభుత్వాలను కూల్చారని మండిపడ్డారు. తెలంగాణలో ఒక్కో ఎమ్మెల్యేను రూ.100 కోట్లకు కొంటామని బీఅజేపీ పంపిన స్వాముల వీడియో రికార్డులు దేశ ప్రజలంతా చూశారని గుర్తు చేశారు. కేసీఆర్‌కు ఎన్డీయేలో కలిసే అవసరం లేదని, బీజేపీ వాళ్లు ఎన్నిసార్లు అడిగినా మీ ప్రతిపాదనను కేసీఆర్ రిజెక్టు చేశాడని వెల్లడించారు. కేటీఆర్ సీఎం కావడానికి బోడీ మోదీ ఆశీర్వాదం అవసరం లేదు. కేసీఆర్ ఆశీర్వదిస్తే కేటీఆర్ సీఎం అవుతారు తప్పా మోదీ అవసరం, బోడీ ఆశీర్వాదం అవసరం లేదన్నారు. మాకు 100 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. సీఎం కావడానికి 60 మంది ఎమ్మెల్యేల సంఖ్యాబలం సరిపోతుందని తెలిపారు.

## బతుకమ్మ పండుగకు చీరలతో

# ఆడపడుచులకు గౌరవం

**బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**మహబూబాబాద్-అక్టోబర్4:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల పండుగలను ప్రభుత్వమే చేసే కొత్త సంప్రదాయాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చాక మొదలు పెట్టారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నాం. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులు అందరికీ ఇంట్లో పెద్దకొడుకుగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం తొర్రూరు మండలం గుర్తూరు, హరిపి రాల, తొర్రూరు మండల కేంద్రాల్లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన మాట్లాడారు. రాష్ట్రంలో కోటికి పైగా మందికి బతుకమ్మ చీరలు అందుతున్నాయి. ఈ సంవత్సరం విభిన్న డిజైన్లు ఆకర్షణీయమైన రంగులలో చీరలు నేయించామన్నారు. బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్న జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే రాష్ట్రానికి రక్షణ ఉంటుందన్నారు. అందరి సంక్షేమ కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల తరువాత బిజెపి, కాంగ్రెస్

# నాయకులు కనపడరు

**- నిత్యం ప్రజల్లో ఉండే నాయకులు కావాలా? అవసరం కోసమొచ్చే వారు కావాలా?**

**- గంగుల కమలాకర్**

**కరీంనగర్-అక్టోబర్4:** ఎన్నికలప్పుడే కనిపించే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ తర్వాత కనిపించకుండా పోతారని..కనిపించకుండా పోయే నాయకులు కావాలా? నిత్యం ప్రజల్లో ఉండి అభివృద్ధి చేసే నాయకులు కావాలా? అనేది ప్రజలు ఆలోచించుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ సునీల్ రావుతో కలిసి మంత్రిమ బుధవారం శంకుస్థాపన చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపుతో పాటు, బస్తీ దవఖానను ప్రారంభించారు. అనంతరం ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆరేపల్లి గ్రామం మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కరీంనగర్ గడ్డపై ఒకసారి గెలిచిన వారు వరుసగా రెండోసారి గెలిచిన చరిత్ర లేదని, నాకు హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన మీకు ఎప్పుడు రుణపడి ఉంటాన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వేలకోట్ల నిధులను విడుదల చేశారన్నారు. పచ్చని తెలంగాణను చూస్తే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు కడుపు మండుతుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు అధికారం కట్టబెడితే ఇక్కడి బొగ్గు, నీరు, కరెంటు, హైదరాబాద్ సంపదను దోచుకుంటారని, మళ్లీ ఆ తప్పు జరగొద్దన్నారు. స్వరాష్ట్రంలో మత ఘర్షణలు తలెత్తకుండా శాంతి భద్రతలు భేషుగ్గా ఉన్నాయని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

## గతంలో ఎన్నడూ లేనంతగా

# తెలంగాణ అభివృద్ధి: సబిత

**చేవెళ్ల రూరల్, అక్టోబర్4:** పుట్టిన బిడ్డనుంచి చివరి మజిలీ వరకు ప్రతి ఒక్కరికీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని కౌకంట్లలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం అంజేస్తున్న స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరెలు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీర్‌దే అన్నారు. గతంలో మహిళలు బిందెలు పట్టుకొని నీటికోసం అనేక పాట్లు పడేవారని, సీఎం కేసీఆర్ హయాంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ జలాలు సరఫరా అవుతున్నాయని పేర్కొన్నా రు. రాష్ట్రంలోని 12 వేల గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో వాటి రూపు రేఖలు మారాయని, వైకుంతధామాలు, సెగ్రిగేష న్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం నర్సరీలు, గ్రామీణ యువతకు అనువుగా ఉండేందుకు క్రీడా మైదానాల ఏర్పాటు తదితర వాటితో ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని గుర్తు చేశారు. అనం తరం ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందిస్తున్న స్పోర్ట్స్ కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, కౌకుంట్ల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్లో బిజీగా నేతలు

## అభివృద్ధి కార్యక్రమాలతో మంత్రుల బిజీబిజీ..



**హైదరాబాద్,అక్టోబర్4:** ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా రావచ్చన్న యోచనలో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీగా ఉన్నారు. తమ నియోజకవర్గాల్లో సుడిగాల పర్యటనలు చేస్తున్నారు. అనేక కార్యక్రమాలను చకచకా పూర్తి చేస్తున్నారు. మంత్రులు సొంత నియోజకవర్గాలు వీడి బయటకు రావట్లేదు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామాల్లో అప్పుడే ప్రచారహోరును చేపట్టారు. మేళతాళాలు, జులూస్‌లు మొదలయ్యాయి. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా సొంత నియోజకవర్గాలకే పరిమిత మయ్యారు. ఎప్పుడో ఒకసారి తప్ప పక్క నియోజకవర్గాల వైపు కన్నెత్తి చూడటంలేదు. హైదరాబాద్‌లోనూ అరుదుగానే కనిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే లక్ష్యంతో గ్రౌండ్‌లోనే పని చేసుకుంటున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జిల్లాల పర్యటనకు వెళ్తే తప్ప.. ఉమ్మడి జిల్లాల్లోనూ మంత్రులు కనిపించడంలేదు. తాము గట్టెక్కేందుకే ప్రాధాన్యమిస్తున్నారు. మంత్రి వర్గంలో సీఎం కేసీఆర్ సహా 18 మంది మంత్రులుండగా ఇందులో ముగ్గురు మండలి సభ్యులు. కేటీఆర్, హరీశ్ రావు మాత్రమే రాష్ట్రమంతా చుట్టేస్తున్నారు. మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. వికారాబాద్ జిల్లా అభ్యర్థులను గెలిపించేందుకు మహేందర్‌రెడ్డి పనిచేస్తున్నారు. ఆగస్టు 21న 115 మంది అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. దీనికంటే కొన్ని నెలల ముందు నుంచే మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం సెగ్మెంట్ దాటి బయటకు రాలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండటంతోనే ఆయన నియోజకవర్గం వదిలి బయటకు రావడంలేదని సొంత పార్టీ నేతలు చెప్తున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా అభ్యర్థుల ప్రకటనకు ముందు నుంచే నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు. ప్రగతి భవన్‌లో ఎక్కువ.. నియోజకవర్గంలో ఎప్పుడో ఒకసారి కనిపించే మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు బాల్కొండ సెగ్మెంట్‌కే పరిమితం అయ్యారు. పోయిన సారి స్వల్ప ఓట్లతో గెలిచిన కొప్పుల ఈశ్వర్ కూడా ధర్మపురి నియోజకవర్గం దాటి బయట అడుగు పెట్టడం లేదు. కరీంనగర్?కు గంగుల కమలాకర్, నిర్మల్‌కు ఇంద్రకరణ్ రెడ్డి, మహబూబ్‌నగర్?కు శ్రీనివాస్ గౌడ్ పరిమితం అయ్యారు. నిరంజన్ రెడ్డి కూడా తన నియోజకవర్గం వనపర్తిపైనే ఫోకస్ పెట్టారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి సైతం తమ నియోజకవర్గాల్లోనే ఎక్కువ టైమ్ గడుపుతున్నారు. ఉమ్మడి నల్గొండ రాజకీయాల్లో అన్నీ తానై పని చేసే మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటకే ప్రాధాన్యత ఇస్తున్నారు. తన ముఖ్య అనుచరులు పార్టీకి దూరమవడం, జిల్లాలో కాంగ్రెస్ బలం పెరిగినట్టు సర్వే రిపోర్టులు చెప్తుండటంతో హ్యాట్రిక్ కొట్టాలని గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ, గణేశ్ ఉత్సవాలు సహా ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే సనత్‌నగర్‌పైనా ఫోకస్ పెట్టారు. మొత్తంగా మంత్రులు జిల్లాలు వీడడం లేదు. అలాగే ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గాల్లో బిజీగా ఉంటున్నారు. టిక్కెట్ దక్కని ఆశావహులు కూడా చివరి నిముషం ఆశలతో తమ నియోజకవర్గాల్లో మకాం వేశారు.

## కేసీఆర్ నైజం ఇప్పుడు

# బయటపడింది

**- కేసీఆర్ రెండు నాలుకల ధోరణికి మోదీ మాటలే నిదర్శనం**

**-ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**హైదరాబాద్-అక్టోబర్4:** నిజామాబాద్ ప్రజా గర్జన సభలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యల అనంతరం బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. ఇరు పార్టీలకు చెందిన అందరూ నేతలు దీనిపై స్పందిస్తున్నారు. తాజాగా మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన కామెంట్లకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. మోదీపై విమర్శలు కేసీఆర్ రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నైజం ఇప్పుడు పూర్తిగా బయటపడిందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేసీఆర్ గజకర్ణ, గోకర్ణ విద్యలు ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ప్రారంభానికి వచ్చిన మోదీనీ ఆనాడు కేసీఆర్ పొగిడారని తెలిపారు. పన్ను ఆదాయంతో రాష్ట్రాల వాటా పెంచారని మోదీని కేసీఆర్ పొగిడినట్లు గుర్తు చేశారు. కేసీఆర్ ఏ విషయాన్నైనా ప్రజలను నమ్మించే నైపుణ్యవంతుడని ఎద్దేవా చేశారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని బీజేపీ మేనిఫెస్టోలో పెట్టలేదు కానీ రైతుల సంక్షేమం కోసం మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని కేంద్రం పునఃప్రారంభించిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కేంద్రం బియ్యం ఇస్తే మోదీ ఫొటో పెట్టకుండా.. కేసీఆర్ ఫొటో పెట్టుకున్నారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. తెలంగాణ ప్రజల గుండెల్లో మీ ఫొటో ఉండదు.. వారిలో చిర స్థాయిలో నిలిచిపోయేది ప్రధాని మోదీ మాత్రమేనన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇళ్లు మంజూరు అవుతాయా..? డబ్బులు వస్తాయా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ మాటలు నమ్మితే మోసపోతారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్రానికి ప్రధాని వస్తే టూరిస్ట్ అంటున్నారు.. కానీ వీరు మాత్రం బీఆర్ఎస్ పేరుతో ఇతర రాష్ట్రాల్లో తిరుగుతున్నారని దుయ్యబట్టారు.

## మోదీని చూస్తే కేసీఆర్ కుటుంబం

# గజగజ వణుకుతోంది

**- ప్రగతిభవన్‌లో అలజడి మొదలైంది**

**- ప్రధాని మాటలతో కేసీఆర్ నిజస్వరూపం బట్టబయలు**

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్**

**హైదరాబాద్-అక్టోబర్4:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తెలంగాణ వ్యతిరేకిగా చూపేందుకు, తెలంగాణ సెంటిమెంట్‌ను తిరిగి రెచ్చగొట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. మోదీని చూస్తే కేసీఆర్ కుటుంబం గజగజ వణుకుతోందంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణపై మోదీ విషం చిమ్ముతున్నారని కేటీఆర్ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఈ సందర్భంగా బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్ బుధవారం మీడియాతో మాట్లాడారు. నిన్న ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా విషం చిమ్మడమేనా అని ప్రశ్నించారు. అభివృద్ధి వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ అంటూ బండి సంజయ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీని టూరిస్టు అని విమర్శించడాన్ని సంజయ్ తప్పుబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది కుటుంబం కోసమేనా అంటూ నిలదీశారు. కేసీఆర్ నిజస్వరూపాన్ని ప్రధాని మోదీ బట్టబయలు చేయడంతో ఇప్పుడు ప్రగతి భవన్‌లో అలజడి మొదలైందంటూ సంజయ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ లో చీలిక తప్పదని, నిట్టనిలువున పార్టీ చీలుతుందని బండి సంజయ్ జోస్యం చెప్పారు. ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ వరుస పర్యటనలు రాజకీయాలను మరింత హీటెక్కిస్తున్నాయి. నిజామాబాద్ సభలో ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్.. ఎన్డీఏలో చేరేందుకు ప్రయత్నించిందంటూ వ్యాఖ్యానించారు. దీనిపై అటు బీఆర్ఎస్.. ఇటు బీజేపీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. ఈ క్రమంలో కాంగ్రెస్ కూడా దీనిపై స్పందిస్తూ.. తాము చేసిన విమర్శలు కరెక్టేనంటూ అభిప్రాయపడుతోంది. ఇదే క్రమంలో మంత్రి కేటీఆర్.. బండి సంజయ్ మధ్య సోషల్ మీడియాలో వార్ మొదలైంది. ట్విట్టర్ వేదికగా ఇరువురు నేతలు ఘాటైన విమర్శలు చేసుకుంటున్నారు. తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే రాజకీయం ఇలా ఉందంటే.. ముమ్ముందు మరింత హీటు ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# నల్లగొండను సస్యశ్యామలం చేస్తాం

**నల్లగొండ-అక్టోబర్4:** దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విధంగా అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఎంతో పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేసి, పేదలకు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండలో 544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేసి, ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సబ్బండ వర్ణాల సంక్షేమ లక్ష్యంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి పెళ్లి చేసే వరకు ప్రతి బిడ్డను సంరక్షిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 60 ఏళ్లు దేశాన్ని పాలించిన సర్వ నాశనం చేశాయని మండిపడ్డారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపు ఎప్పుడో ఖాయమైంది. నల్లగొండలో ఇంచు భూమి ఖాళీ లేకుండా సస్యశ్యామలం చేసాం. వచ్చే ఎన్నికల్లో 12 స్థానాలను మళ్లీ బీఆర్ఎస్ గెల్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానివి నీచ రాజకీయాలు

**సీఎం కావడానికి మోదీ ఆశీర్వాదం అవసరం లేదు: కడియం శ్రీహరి**



**జనగామ-అక్టోబర్4:** నిజామాబాద్ సభలో ప్రధాని మోదీ నీచ స్థాయికి దిగజారి మాట్లాడారు. తెలంగాణకు నిధులు కేటాయిస్తారని ఆశపడ్డాం. దానికి భిన్నం తెలంగాణ సమాజాన్ని అగౌరపరిచేలా.. కేసీఆర్‌ను అవమాన పరిచేలా.. మాట్లాడడం జుగుప్సకరమని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎంలు, ప్రధానితో ఎన్నో విషయాలు చర్చిస్తారు. వాటిని రాజకీయాలకు వాడుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యవాదయకు తీవ్రంగా ఖండించాలి.కేటీఆర్ సీఎం కావడానికి మోదీ ఆశీర్వాదం అవసరంలేదు. నిన్ను అడిగేవాడు ఎవరు లేరన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయాలంటే ప్రజలు అనుకుంటే అడ్డుకోవడం నీ అయ్య నుంచి కూడా కాదని ఘాటుగా విమర్శించారు. దీన్ని బట్టే ఆయన జ్ఞానం ఏందో తెలుస్తున్నదని ఎద్దేవా చేశారు. మోదీ తెలంగాణ రాష్ట ఏర్పాటుపై కూడా మొదటి నుంచి పరిచేలా మాట్లాడుతున్నారు. మోదీకి సిగ్గుంటే.. మనిషి వైతే విభజన హామీలను తొక్కి పట్టి వాటిని తొమ్మిదేళ్లుగా ఎందుకు నెరవేర్చలేదని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి లో నీ భాగస్వామ్యం ఏది? కాజీపేట కోచర్ ఫ్యాక్టరీ సర్వే కనీసం చేయించావా..అని నిలదీశారు. కాళేశ్వరానికి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదన్నారు. బీజేపీ వాళ్లకు ఓట్లు అడిగే నైతికత లేదన్నారు. అడుగడుగునా తెలంగాణను అవమనిస్తున్నారు. ఇలాంటి పార్టీ తెలంగాణకు అవసరమా అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. దళిత, మైనారిటీ వ్యతిరేక, తెలంగాణ, రైతాంగ వ్యతిరేక బీజేపీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.



# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

**పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**వరంగల్-అక్టోబర్4:** బీఆర్ఎస్‌లోలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పలువురు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షుడు బొమ్మిదేవి నరేష్, కార్యదర్శి మంద రాజు, మంద నరేష్, మంద రవి, మంద రామకృష్ణ, మంద శ్రీనివాస్, తాటికాయల బాబు, కందికట్ల లైలా, గుడ్ల రవి, ఎలికట్టే భాస్కర్ తదితరులు ఉన్నారు. అలాగే రాయపర్తి మండలం గ్రామం కాట్రపల్లి ఉపసర్పంచ్ కందుకూరి- రేణుక యకయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కొత్తా, పాత అనే తేడాలేకుండా అందరూ బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయానలి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎర్రబెల్లి**

**మహబూబాబాద్-అక్టోబర్4:** సీఎం కేసీఆర్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని తొర్రూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గుర్తూరులో ఆకేరు వాగుపై చెక్ డాం నిర్మాణానికి శంకుస్థాపన, గుర్తూరు ? ఎర్రబెల్లి గూడెం రోడ్డులో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన, గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాగునీరు, సాగునీరు సమృద్ధిగా అందజేశాం. వాగులు, వంకలపై చెక్ డ్యాములు కట్టి నీటిని వృథా పోకుండా ఆపి భూగర్భ జలాలను పెంచామని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రుణమాఫీ, రైతు వేదికలు, రైతు కల్లాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రతి ఎకరాకు సాగునీరు, సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, తారు రోడ్లు, అంతర్గత రోడ్లు, అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. మిగతా ప్రభుత్వాలకు, కేసీఆర్ ప్రభుత్వానికి తేడాను విశ్లేషించుకోవాలని సూచించారు. మనకు మేలు చేస్తున్న వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




బాలీవుడ్ ఫిలిం మేకర్ నితేశ్ తివారీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ కనిపిస్తారు. రావణుడి పాత్ర కోసం యష్‌ని తీసుకున్నారు. సీత పాత్రలో సాయిపల్లవి కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జోరుగా జరుగుతున్నాయి. ఇటీవలే సాయి పల్లవి లుక్ టెస్ట్ లో పాల్గొన్నారని బాలీవుడ్ వర్గాలు తెలిపాయి. అలాగే ఈ సినిమా కోసం సాయి పల్లవి బల్క్ డేట్స్ కేటాయించారని తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఫిబ్రవరి 2024లో ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది జులైలో యష్ సెట్స్‌లోకి జాయిన్ అవుతాడు. ఈ సినిమా కోసం మేకర్స్, టాప్ హాలీవుడ్ స్టూడియోస్ కలసి పని చేస్తున్నారు. మొదటి భాగం షూటింగ్ ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

# సీత పాత్రలో సాయిపల్లవి

# జోరు పెంచిన నేచురల్ స్టార్ నాని

## డిసెంబర్‌లో 'హాయ్ నాన్న'

హీరో నాని వరుస సినిమాలతో జోరు చూపిస్తున్నారు. ప్రస్తుతం కొత్త దర్శకుడు శౌర్యువ్‌తో చేస్తున్న 'హాయ్ నాన్న' డిసెంబర్ లో విడుదలకు సిద్ధమౌతుంది. ఈ సినిమా తర్వాత మరో సినిమా కూడా రెడీగా పెట్టారు నాని. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో మరోసారి నటించబోతున్నారు నాని. వీరిద్దరూ కలసి 'అంటే సుందరానికీ' చిత్రం చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చినప్పటికీ.. ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేక పోయింది. ఇప్పుడు మరోసారి ఈ కాంబో జతకడుతుంది. ఐతే ఈ సినిమా కోసం దర్శకుడు వివేక్ ఆత్రేయ రూటు మార్చుతున్నారు. వివేక్ సినిమాలు క్లాస్ వుంటాయి. క్లాస్ ఎలిమెంట్స్ తో కొత్త స్క్రీన్ ప్లే ట్రిక్స్‌తో కథలు రాసుకోవడం వివేక్ స్టయిల్. 'అంటే సుందరానికీ' స్క్రీన్ ప్లే కూడా కాస్త తికమక పెట్టినప్పటికీ సినిమాని లోతుగా పరిశీలించి చూసిన వారికి భలే కొత్తగా చేశారనే అనుభూతిని ఇచ్చింది. ఐతే ఇప్పుడు నానితో చేయబోయే సినిమా మాత్రం వివేక్ స్టయిల్ కీ కొంచెం భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. ఇందులో యాక్షన్ శాతం ఎక్కువ ఉంటుదని, మాస్ ఆడియన్స్ ని దృష్టిలో పెట్టుకొని కథని తయారుచేశారని సమాచారం. ఆర్ఆర్ఆర్ నిర్మాత డివీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





# ప్రేక్షకుల ముందుకు ఏకే 62తో అజిత్

### సినిమాపై ఎంతో అంచనాలు

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీకి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే దుబాయ్ ఎయిర్‌పోర్టులో త్రిష, అజిత్, మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ కనిపించిన విజువల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి అధికారిక అప్‌డేట్ వచ్చింది. నేడు  దేశంలో షూటింగ్ షురూ అయింది. ఈ చిత్రానికి అజిత్ మొత్తం 110 రోజులు కాల్షీట్లు ఇచ్చాడని సమాచారం. కాగా ఈ షెడ్యూల్ తర్వాత చెన్నైలో జరుగనున్న షూటింగ్‌లో పాల్గొననున్నాడు.